RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 190 ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం 07-11-2026 పేజీలు : 04 వెల : 2/-



2లో

'ఆంక్షలు విధించడం వల్ల సమస్య పరిష్కారం కాదు'

- వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- పండుగల సమయంలో పాటించాల్సిన ఆచారాలు, పద్ధతులను పరిశీలించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచించారు.

'ఇది కేవలం ఓట్ల చోరీ కాదు పౌరుల హక్కుల చోరీ'



2లో

- సంక్షేమ పథకాలకు ఓటర్ ఐడీ లింక్‌పై రాహుల్ ఫైర్
- ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించడానికి ఆధార్ స్థానంలో ఓటర్ ఐడీ ముడిపెట్టాలన్న కేంద్రమంత్రి లలన్‌సింగ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు.

ఈ స్వీట్స్...
నరకానికి రూట్స్

- దీపావళి వేళ రెచ్చిపోతున్న కల్తీ స్వీట్స్ మాఫియా
- రెచ్చిపోతున్న కల్తీ మాఫియా
- గడువు ముగిసిన స్వీట్స్ అమ్మకం
- మహారాష్ట్ర నుంచి బల్క్‌గా తెలుగు రాష్ట్రాలకు స్వీట్స్ సప్లై
- నాసిరకం స్వీట్స్ తో ప్రజల ఆరోగ్యం పై ప్రభావం



2

హైదరాబాద్ : త్వరలో దేశం మట్టత్తం దీపావళి సంబురాలు జరుపుకోబోతుంది. దీంతో దేశం మట్టత్తం పాల ఉత్పత్తులు, మిఠాయిలు ఇతరాత్రా తీపి పదార్థాలకు డిమాండ్ విపరీతంగా ఉంటుంది. దీనిని ఆసరాగా చేసుకొని బ్లాక్ మార్కెట్ రెచ్చిపోతుంది. నాసిరకం ఆహార పదార్థాలతో పాటు గడువు ముగిసిన స్వీట్లను అమ్ముతూ వినియోగదారులను ఆరోగ్యంతో చెలగాటం ఆడుతుంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీఏ డైరెక్టర్ పలు ప్రాంతాల్లోని ఆహార పదార్థాల గోదాములపై రైడ్ నిర్వహించారు. దీపావళి వచ్చిందంటే స్వీట్లు, పాల ఉత్పత్తులు, పండుగకు సంబంధించిన చిరుతిళ్లకు భారీగా డిమాండ్ పెరుగుతుంది. పండుగ సందర్భంగా మిఠాయి దుకాణాలు రకరకాల స్వీట్లతో కళకళలాడుతుంటాయి. అయితే ఈ పండుగ సందడిలో ఆహార పదార్థాల నాణ్యత, భద్రతపై ఇప్పుడు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


త్వరలో మగవారికీ
ఫ్రీ బస్ పథకం?!!

- సీనియర్ సిటిజన్లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే యోచన
- టి.సర్కార్ సంచలన నిర్ణయం
- త్వరలో విధివిధానాలు
- ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ పాస్
- ఇప్పటివరకు పథకం ఉపయోగించుకున్న 200 కోట్ల మందికి పైగా మహిళా ప్రయాణికులు



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే మహిళలు, బాలికలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందుబాటులో ఉంది. తెలంగాణలో మహాలక్ష్మి, ఆంధ్ర ప్రదేశ్ లో స్త్రీ శక్తి పేరిట ఈ ఉచిత బస్సు పథకాన్ని అమలుచేస్తున్నాయి ప్రభుత్వాలు. అయితే తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి మహిళల మాదిరిగానే రాష్ట్రంలోని వృద్ధులు, సీనియర్ సిటిజన్లకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించే అంశం తెరపైకి తెచ్చింది. అక్టోబర్ 1న (గురువారం) ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. సీనియర్ సిటిజన్లకు ప్రత్యేకంగా ఉచిత బస్ పాసులు జారీ చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు.

మంచి దిగుబడితో పంట చేతికందే సమయంలో
మరసు తుపాను దెబ్బతీసింది



2లో

- గుంటూరు జిల్లా రేటూరులో రైతులతో మాట్లాడిన సీఎం
- తుపానుల నష్టాన్ని అంచనా వేస్తున్నాం, ప్రతి రైతునూ ఆదుకుంటామమని భరోసా
- పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీతో నష్టపోయిన పెట్టుబడి అందిస్తామని వెల్లడి
- తుపానుల వేళ గత ప్రభుత్వం రెడ్ కార్పెట్ పర్యటనలు చేసిందని విమర్శలు
- నీటి భద్రత, సమర్థ నీటి నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఉద్ఘాటన



2లో

కుర్చీలో ఆర్టీసీ డీఎం, నేలపై కార్మికులు.. మంత్రి పొన్నం సీరియస్!

గాంధీభవన్‌కు పిలిచినా రాని మంత్రి, ఎమ్మెల్యే - టీపీసీసీ చీఫ్ అసహనం



2లో

- మంత్రి దామోదర రాజనర్సింహా, జుక్కల్ ఎమ్మెల్యే వ్యవహారంపై పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అసహనం వ్యక్తం చేశారు.
- గాంధీభవన్‌కు పిలిచినా వారిద్దరూ గైర్హాజరవడంతో ఏఐసీసీకి నివేదిక సిద్ధం చేశారు.

విక్రమ్ రెడ్డి వంద మందితో వచ్చి బూత్ క్యాప్చరింగ్‌కు యత్నించారు



2లో

- స్థానిక ఎన్నికల తీరుపై వైసీపీకి మంత్రి ఆనం చురకలు
- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహిస్తున్నామన్న ఆనం
- తన సహనాన్ని చేతకానితనంగా చూడొద్దని విక్రమ్ రెడ్డికి హెచ్చరిక

60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు.. ప్రభుత్వం తీసుకుంది 18 టీఎంసీలే: రేవంత్ సర్కార్‌పై హరీశ్ ఫైర్

- కరవుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్న హరీశ్‌రావు
- పరిస్థితిని 'రేవంత్ వృష్టి'గా అభివర్ణన
- దేవాదుల నుంచి 18 టీఎంసీలే ఎత్తిపోశారని ఆరోపణ
- కల్వకుర్తి మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని విమర్శ
- పంటల బీమా అమలు చేయలేదని కాంగ్రెస్‌పై ధ్వజం



2లో

వరల్డ్ ఏఐ అప్లికేషన్ క్యాపిటల్‌గా ఇండియా- సెమీకండక్టర్ రంగంలో మరో ముందడుగు: అశ్వినీ వైష్ణవ్



2లో

ఈ స్వీట్స్‌... నరకానికి రూట్స్

ముఖ్యంగా కల్తీ స్వీట్లు, స్వీట్ల తయారీలో కృత్రిమ రంగుల అధిక వినియోగం, అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాల తయారీ పంటి అంశాలు వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర అధికారులు ఆహార పదార్థాలు నిలువ ఉంచే గోదాములపై కీలక తనిఖీలు చేపట్టారు. ప్రతి ఏడాది భారీ ఎత్తున తెలుగు రాష్ట్రాలకు మహారాష్ట్ర నుంచి స్వీట్స్ పంపిణీ అవుతుంటాయి. భివాండి, అంబర్‌నాథ్, పడ్గా ప్రాంతాల్లోని పలు గోదాములపై అధికారులు దాడులు నిర్వహించారు. సుమారు నెలన్నర రోజుల పాటు ఈ గోదాముల కార్యకలాపాలపై అధికారులు నిఘా పెట్టారు.

ఈ పరిశీలనలో కొన్ని గోదాముల్లో గడువు ముగిసిన ఆహార పదార్థాలను ధ్వంసం చేసినట్లు అధికారిక రికార్డుల్లో నమోదు చేస్తున్నప్పటికీ, వాస్తవంగా వాటిని రహస్యంగా తిరిగి ప్యాకింగ్ చేసి మార్కెట్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. .

ఈ దాడుల్లో కోట్ల రూపాయల విలువైన పాడైపోయిన ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 34 మందిని అరెస్టు చేశారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలను ధ్వంసం చేయకుండా తిరిగి విక్రయిస్తున్న వ్యవహారం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

ఈ దాడులతో పాటు మహారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని వాణిజ్య గోదాములు, కోల్డ్ స్టోరేజ్ కేంద్రాలకు ఎఫ్‌డీఏ కీలక ఆదేశాలు జారీ చేసింది. విక్రయించడానికి ఏమాత్రం పనికిరాని ఆహార పదార్థాలు తిరిగి వినియోగదారుల వద్దకు చేరకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. అలాంటి ఆహార పదార్థాలను తిరిగి ప్యాకింగ్ చేయడం, వాటిని మళ్లీ విక్రయించడం వంటి చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఆదేశాల్లో పేర్కొంది.

ముదురు రంగుల్లో కనిపించే స్వీట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. దీపావళి సందర్భంగా స్వీట్ల నాణ్యతపై కూడా ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారాం ముండే పలు సూచనలు చేశారు. ముఖ్యంగా స్వీట్లు, పండుగకు సంబంధించిన చిరుతిళ్లపై తయారీ తేదీ, గడువు తేదీ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను పాటించని వారిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు.

అలాగే స్వీట్ల తయారీలో కృత్రిమ రంగులను అధికంగా వినియోగించడంపై మహారాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ముదురు రంగుల్లో కనిపించే మోతీచూర్ లడ్డూలను కొనుగోలు చేసే విషయంలో వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. స్వీట్లకు ఆకర్షణీయమైన రంగులు తీసుకురావడానికి అధిక మోతాదులో కృత్రిమ రంగులు కలపడం ఆరోగ్యానికి హానికరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.

కొనుగోలుదారులకు జాగ్రత్తలు

దీపావళి పండుగ సమయంలో స్వీట్లు, ఇతర ఆహార పదార్థాలను కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా స్వీట్ల ప్యాకెట్లపై గడువు తేదీని తప్పనిసరిగా పరిశీలించాలి. తయారీ తేదీ, ప్యాకింగ్ వివరాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. అసాధారణంగా ముదురు రంగుల్లో కనిపించే స్వీట్లను కొనుగోలు చేయకుండా జాగ్రత్త పడాలని చెబుతున్నారు.

త్వరలో మగవారికీ ఫ్రీ బస్ పథకం?!!

దీంతో ఈ పథకం అమల్లోకి వస్తే అర్హత కలిగిన వృద్ధులు టికెట్ ఛార్జీ చెల్లించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే అవకాశం కలగనుంది. అయితే ప్రస్తుతం ఇది ప్రతిపాదన దశలోనే ఉంది. పూర్తి నిబంధనలు, అర్హతలు ఇంకా ప్రకటించాల్సి ఉంది.

తెలంగాణ రవాణామంత్రి కీలక ప్రకటన:

అక్టోబర్ 1న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు సామాజిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఇదే సందర్భంగా సీనియర్ సిటిజన్ల కోసం ఉచిత బస్ పాస్‌ల అంశాన్ని పరిశీలిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. వృద్ధుల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఉచిత బస్ పాస్ వ్యవస్థను తీసుకురావడంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించిన తర్వాత పూర్తి వివరాలను వెల్లడించే అవకాశం ఉంది. త్వరలోనే అర్హత గల ప్రతి సీనియర్ సిటిజన్ కు ఆర్టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం వస్తుందన్నమాట... అంటే పురుషులు కూడా ఉచితంగానే ప్రయాణించవచ్చు.

సీనియర్ సిటిజన్లకు ఉచిత ప్రయాణం ఎలా ఉండొచ్చు?

ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన సమాచారం ప్రకారం.. అర్హులైన సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక ఉచిత బస్ పాసులు అందించే ప్రతిపాదన ఉంది. అంటే ఈ పాస్ అందుకున్న వారు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సమయంలో సాధారణ ప్రయాణ ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేకుండా చేసే విధానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

అయితే ఎంత వయసు నుంచి సీనియర్ సిటిజన్‌గా పరిగణిస్తారు? అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఉంటుందా? పాస్‌కు ఏ పత్రాలు అవసరం? పాస్ ఎంతకాలం చెల్లుతుంది? దరఖాస్తు ఎక్కడ చేసుకోవాలి? వంటి అంశాలపై ఇంకా అధికారిక మార్గదర్శకాలు రావాల్సి ఉంది. ప్రభుత్వం నిబంధనలు ప్రకటించిన తర్వాతే ఈ ప్రశ్నలకు స్పష్టత వస్తుంది.

మహాలక్ష్మి పథకం రికార్డులు:

తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా అమలవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక సమాచారం ప్రకారం మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు రాష్ట్ర సరిహద్దుల పరిధిలో టీజీఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు.

ఈ పథకం 2023 డిసెంబర్‌లో ప్రారంభమైంది. ప్రయాణికురాలు బస్సులో కండక్టర్‌కు ఆధార్ కార్డు చూపించి జీరో టికెట్ పొందే విధానం అమల్లో ఉంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం ఉండటం ఈ పథకంలోని ముఖ్యమైన అంశాల్లో ఒకటి.మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత టీజీఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం గణనీయంగా పెరిగింది. తెలంగాణ ప్రభుత్వ గణాంకాల ప్రకారం... ఇప్పటివరకు 200 కోట్ల మందికి పైగా మహిళా ప్రయా ణికులు ఈ పథకం ద్వారా బస్సుల్లో ప్రయాణించినట్లు, వారికి సుమా రు రూ. 6,700 కోట్ల మేర ప్రయాణ ఖర్చు ఆదా అయ్యిందట.

తెలుగు మహిళలకే కాదు.. పురుషులకూ ఉచిత బస్సు ప్రయాణం...!

మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ఉచిత ప్రయాణ సదుపాయం ఉన్న నేపథ్యంలో.. ఇప్పుడు సీనియర్ సిటిజన్లకు కూడా ఇలాంటి ప్రయోజనం కల్పించే ప్రతిపాదన ప్రాధాన్యం సంతరించుకుంది. వయసు పెరిగిన తర్వాత వైద్యం, కుటుంబ అవసరాలు, బ్యాంకు పనులు, ఇతర సామాజిక అవసరాల కోసం తరచూ ప్రయాణించాల్సి ఉంటుంది.

అలాంటి వారికి ప్రజా రవాణా ఖర్చు తగ్గించడం ద్వారా ప్రయోజనం కలిగే అవకాశం ఉంది.

అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఉచిత బస్ పాస్‌లను పరిశీలిస్తున్న దశలోనే ఉంది. కాబట్టి సీనియర్ సిటిజన్లు ఇప్పటి నుంచే ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చిందని భావించకూడదు. అధికారిక ఉత్తర్వులు, మార్గదర్శకాలు వెలువడిన తర్వాతే పథకం ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది, ఎవరెవరు అర్హులు, ఏ బస్సుల్లో వర్తిస్తుంది వంటి పూర్తి వివరాలు తెలుస్తాయి.

సీనియర్ సిటిజన్స్ కోసం మరిన్ని సంక్షేమ చర్యలు:

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి సంబంధించిన మరికొన్ని అంశాలను కూడా ప్రభుత్వం వెల్లడించింది. ప్రతి జిల్లాలో వృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారిని నియమించే అంశాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అలాగే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు సామాజిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

రాష్ట్రంలో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లు, ఆరోగ్య సహాయం, పోషకాహారం వంటి సేవలు కూడా అందుతున్నాయని ప్రభుత్వం తెలిపింది. వృద్ధుల సమస్యలు, అత్యవసర పరిస్థితులు, నిర్లక్ష్యం లేదా సహాయం అవసరమైన సందర్భాల్లో 14567 ఎల్డర్ లైన్ ద్వారా సహాయం పొందవచ్చని అధికారులు తెలిపారు.

త్వరలో పూర్తి వివరాలు:

మొత్తంగా చూస్తే.. తెలంగాణలో మహిళల తర్వాత సీనియర్ సిటిజన్లకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. అయితే ఇది ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్న ప్రతిపాదన మాత్రమే. ఉచిత బస్ పాస్‌లకు సంబంధించిన వయోపరిమితి, అర్హతలు, దరఖాస్తు విధానం, బస్సుల పరిధి, పాస్ చెల్లుబాటు వంటి అంశాలపై ప్రభుత్వం అధికారికంగా నిబంధనలు ప్రకటించాల్సి ఉంది. ఆ వివరాలు వెల్లడైన తర్వాత సీనియర్ సిటిజన్లకు ఈ పథకం ద్వారా లభించే పూర్తి ప్రయోజనాలపై స్పష్టత రానుంది.

వరల్డ్ ఏఐ అప్లికేషన్ క్యాపిటల్‌గా ఇండియా- సెమీకండక్టర్ రంగంలో మరో ముందడుగు

ప్రపంచ ఏఐ అప్లికేషన్ రాజధానిగా భారత్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యమని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. శుక్రవారం ఆయన సెమికాన్2.ా వెబ్ అప్లికేషన్ పోర్టల్‌ను ప్రారంభించారు.

ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్ రంగాలు శరవేగంగా మారుతున్న వేళ భారతదేశం గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా ఎదిగేందుకు పదునైన వ్యూహాల్ని అమలు చేస్తోంది. తాజాగా భారత్‌ను ప్రపంచ ఏఐ అప్లికేషన్ క్యాపిటల్‌గా మార్చడంపై ప్రభుత్వం, పారిశ్రామిక రంగాలు దృష్టి సారించాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. శుక్రవారం రోజు దిల్లీలో జరిగిన సెమికాన్ 2.ా వెబ్ అప్లికేషన్ పోర్టల్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య వంటి కీలక రంగాల్లో ఏఐ సాంకేతికతను విస్తృతంగా వినియోగించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. దేశీయంగా సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చర్యలు చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. "ప్రపంచ ఏఐ పరిశ్రమలో తీవ్ర పరిణామాలు జరుగుతున్నాయి. వ్యవసాయం, వైద్యం సహా ఎన్నో రంగాల్లో ప్రాక్టికల్ ఏఐ మోడళ్లను ఉపయోగించడంలో భారత్ అగ్రగామిగా ఉండబోతోంది. ఇక్కడ పంటల నిర్వహణ, వైద్య సేవలు, బోధనా విధానాలు ఇలా ఎన్నో అంశాల్లో ఏఐ వినియోగానికి అవకాశాలు ఉన్నాయి. ఈ అప్లికేషన్ల అభివృద్ధిలో భారత పరిశ్రమలు మంచి పురోగతిని సాధిస్తున్నాయి. విదేశీ కంపెనీలతో పోటీపడుతూ భారత్‌ను ఏఐ అప్లికేషన్ రాజధానిగా మలచడమే మా లక్ష్యం."

సెమికాన్ 2.0 పోర్టల్ ప్రారంభం

కొత్తగా తీసుకొచ్చిన సెమికాన్ 2.ా పోర్టల్ కేవలం పూర్తి స్థాయి దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తుందని, సెమీకండక్టర్ రంగంలో పనిచేసే అత్యంత నిబద్ధత కలిగిన సంస్థలకు మాత్రమే ఇందులో చోటు ఉంటుందని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వాస్తవంగా పెట్టుబడులు పెట్టి, ప్రాజెక్టుల్ని అమలు చేయాలనే ఆసక్తి ఉన్న సంస్థలకే అవకాశం కల్పిస్తామని తెలిపారు. పూర్తి వివరాలతో సమర్పించిన దరఖాస్తుల్ని మాత్రమే పోర్టల్ స్వీకరించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, అసంపూర్తిగా వచ్చే దరఖాస్తుల్ని స్వీకరించ బోమని మంత్రి స్పష్టం చేశారు. టైమ్‌పాస్ దరఖాస్తుదారులకు స్థానం లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలోనే అర్హత లేని 18-19 కంపెనీ లను తక్షణమే తొలగించాలని ఐటీ సెక్రటరీని ఆదేశించినట్లు వెల్లడిం చారు. మరోవైపు దేశీయంగా గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ చిప్‌ను అభివృద్ధి చేసే రోడ్‌మ్యాప్ కూడా తుది దశకు చేరుకుంటోందని వైష్ణవ్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్ (జుజుమీ) కింద మరో 12 దరఖాస్తులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్ కృష్ణన్ శుక్రవారం వెల్లడించారు. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ రూ. 7500 కోట్లకుపైగా ఉంది. వీటిల్లో ఎలక్ట్రానిక్స్ విడిభాగాలతో పాటు ముడి పదార్థాలు, తయారీకి అవసరమైన యంత్రాలు, పరికరాలకు సంబంధించిన ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. దేశీయంగా ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ వ్యవస్థను అభివృద్ధి చేయడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ ఈసీఎంఎస్ కింద ఆమోదం పొందిన యూనిట్లలో 50 శాతం చిన్న, మధ్యతరహా సంస్థలు (ఎంఎస్ఎంఈ), సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు (మీఎంఈ) ఉన్నాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఇదే సమయంలో భారత్ ఎదిగిన తీరు గురించి మంత్రి ప్రస్తావించారు. దేశంలో మొబైల్ ఫోన్ తయారీ ప్రారంభమైన తొలినాళ్లలో భారత్ కేవలం అసెంబ్లింగ్‌కే పరిమితం అవుతుందని చాలా మంది విమర్శించారని, ఇప్పుడు మాడ్యూల్స్, విడిభాగాలు, ముడి పదార్థాల తయారీ వరకు విస్తరించిందని అన్నారు.

'ఆంక్షలు విధించడం వల్ల సమస్య పరిష్కారం కాదు'

దీపావళి వేడుకలతో పాటు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. కేవలం ఆంక్షలు విధించడం వల్లే కాలుష్య సమస్య పరిష్కారం కాదని స్పష్టం చేసింది. పండుగల సమయంలో పాటించే ఆచారాలు, పద్ధతులను కూడా పరిశీలించాలని సూచించింది. దిల్లీ వాయు కాలుష్యంపై సుమోటోగా విచారణ జరుపుతున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. కాలుష్య సంక్షోభానికి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను నిందించవద్దని హెచ్చరించింది. దిల్లీ– ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యా నికి వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలే ప్రధాన కారణమని సుప్రీంకోర్టు పేర్కొం ది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. దిల్లీని గాజియాబాద్, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి ప్రాంతాలతో కలిపే రహదారులపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోందని ధర్మాసనం ప్రస్తావించింది. రోడ్లపై తిరుగుతున్న వాహనాల రకాలను పరిశీలిస్తే కాలుష్యానికి ప్రధాన కారణం అర్థమవుతుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. "మనం మాట్లాడుతూనే ఉంటాం. కొన్నిసార్లు ప్రకటనలు, సూచనలు చేస్తుంటాం. కానీ అసలు విషయం ఏమిటంటే ఏక్యూఐ ఇప్పటికే 400కి చేరువలో ఉంది" అని ఆయన అన్నారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

పేదల జీవనోపాధిని పరిగణనలోకి తీసుకోవాలి : కాలుష్య నియంత్ర ణ చర్యల విషయంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రజల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. రోడ్లపై ఆధారపడి జీవనోపాధి పొందే పేద ప్రజలే కాలుష్య సమస్యతో ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ముఖ్యంగా పండుగల సమయంలోనే అనేకమందికి ఉపాధి లభిస్తుందని గుర్తుచేసింది. అందువల్ల కాలుష్య నియంత్రణ పేరుతో పేదల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

పంట వ్యర్థాల దహనంపై రైతులకు అవగాహన : పంట గడ్డిని కాల్చ డం వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని సుప్రీంకోర్టు సూచించింది. పొలాల్లో పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడానికి బదులుగా యంత్రాలను ఉపయోగించేలా ప్రోత్సహి ంచాలని పేర్కొంది. పంట వ్యర్థాలను కాల్చడం వెనుక ఉన్న ఆర్థిక అంశాలను రైతులకు వివరించాలని తెలిపింది. ప్రత్యామ్నాయ పద్ధతు లు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తే రైతులు పంట వ్యర్థాల ను కాల్చడం మానుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది.

కుర్చీలో ఆర్టీసీ డీఎం, నేలపై కార్మికులు.. మంత్రి పొన్నం సీరియస్!

సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం) వ్యవహారశైలిపై తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. కార్మికులతో సమావేశమైన సమయంలో డీఎం కుర్చీలో కూర్చోగా, కార్మికులు నేలపై కూర్చున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన ఘటనపై ఆయన పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "సిద్దిపేట డిపోలో జరిగిన ఘటన నా దృష్టికి వచ్చింది. ఈ అంశంపై తక్షణమే ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించాను. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి" అని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. "ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం. సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులను గౌరవంగా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉంది. వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా సహించే ప్రసక్తే లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.

60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు.. ప్రభుత్వం తీసుకుంది 18 టీఎంసీలే: రేవంత్ సర్కార్‌పై హరీశ్ ఫైర్

రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. "ఇది అతివృష్టి కాదు.. అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదుల్లో పుష్కలంగా నీళ్లున్నా.. పంపులు నడిపి పొలాలకు నీటిని అందించలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు.

రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా ఎండగడతామని హెచ్చరించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలకే పరిమితమైందని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నీటిని దిగువకు వదిలేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు వాటిని ఒడిసిపట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. శ్రీశైలంలో తగినంత నీరు ఉన్నా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద పూర్తిస్థాయిలో మోటార్లు నడపడం లేదని విమర్శించారు. మరోవైపు చంద్రబాబు 700 కిలోమీటర్ల దూరంలోని కుప్పం వరకు నీటిని తరలించుకుపోయారని పేర్కొన్నారు. గ్లోబల్ వార్మింగ్, ఎల్‌నినో ప్రభావం ఉండొచ్చని శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో పంటల బీమాపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు.. అధికారంలోకి వచ్చాక దాన్ని అమలు చేయడం మరిచిపోయారని విమర్శించారు. పంటల బీమా అమల్లో ఉంటే రైతులకు కొంతైనా నష్టపరిహారం అందేదని అన్నారు.

కర్ణాటక, మహారాష్ట్రలో కరవు సాయం కింద ఎకరాకు రూ.5 వేల చొప్పున రైతులకు అందిస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు.

ఇంతటి తీవ్రమైన పరిస్థితి ఉన్నా కనీసం క్యాబినెట్ సమావేశంలోనూ దీనిపై చర్చించకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు.

మంచి దిగుబడితో పంట చేతికందే సమయంలో మురసు తుపాను దెబ్బతీసింది

మంచి దిగుబడితో పంట చేతికొచ్చి ఆనందంగా ఉన్న సమయంలో మురసు తుపాను రైతుల ఆశలను నీరుగార్చిందని సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటను తుపాను దెబ్బతీయడం అత్యంత బాధాకరమని, నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, గుంటూరు జిల్లా రేటూరు వద్ద రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలను వారికి వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "అర్నబ్, మురసు తుపానుల వల్ల రాష్ట్రానికి, ముఖ్యంగా రైతులకు తీరని నష్టం వాటిల్లింది. ఎల్ నినో ప్రభావంతో రైతులు గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటుంటే, పట్టిసీమ ద్వారా నీరందించి పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించాం. మంచి దిగుబడితో పంట చేతికందే సమయంలో మురసు తుపాను రైతులను కోలుకోలేని దెబ్బతీసింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలపై తుపాను ప్రభావం తీవ్రంగా ఉందని తెలిపారు.

ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలతో నష్టాన్ని చాలా వరకు నివారించగలిగామని సీఎం స్పష్టం చేశారు. "తుపానులపై ముందస్తు హెచ్చరికలు జారీ చేసినప్పుడు ఎవరూ తేలిగ్గా తీసుకోవద్దు. ముందస్తు జాగ్రత్తల వల్లే ప్రాణనష్టాన్ని నివారించి, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగాం" అని విజ్ఞప్తి చేశారు. తుపాను సహాయక చర్యల కోసం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా సాయం తీసుకుంటున్నామని వివరించారు. అర్నబ్ తుపాను వల్ల నేలకొరిగిన 30 వేల విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించామని, మురసు తుపాను వల్ల దెబ్బతిన్న మరో 10 వేల స్తంభాలను కూడా యుద్ధప్రాతిపదికన సరిచేస్తున్నామని తెలిపారు. ఆక్వా చెరువులకు విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు. తుపానుల వల్ల జరిగిన నష్టంపై పూర్తిస్థాయిలో అంచనాలు వేస్తున్నామని, దీనిపై ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వానికి సమాచారం అందిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఫోన్ చేసి తుపానుల ప్రభావంపై ఆరా తీశారని వెల్లడించారు. నష్టపోయిన రైతులకు పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా పెట్టుబడిని తిరిగి అందిస్తామని హామీ ఇచ్చారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చివరి వ్యక్తికి సాయం అందే వరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే పనిచేస్తారని స్పష్టం చేశారు. నల్లమడ డ్రెయిన్‌కు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేశారు. "గత పాలనలో తుపానులు వస్తే రెడ్ కార్పెట్ వేయించుకుని పర్యటనలు చేసి పరామర్శించారు. కానీ మేము ఎన్నికల కంటే ప్రజా సమస్యలకే ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పనిచేశాం. కొందరు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడమే పనిగా పెట్టుకున్నారు. పరిషత్ ఎన్నికల ఫలితాలు వచ్చాక అన్ని విషయాలూ మాట్లాడతా" అని అన్నారు. తీర ప్రాంతాలను తుపానులు దెబ్బతీస్తుంటే, రాయలసీమను ఎల్ నినో ఇబ్బంది పెడుతోందని, అందుకే రాష్ట్రంలో నీటి భద్రత, సమర్థ నీటి నిర్వహణకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చంద్రబాబు వివరించారు.

విక్రమ్ రెడ్డి వంద మందితో వచ్చి బూత్ క్యాప్చరింగ్‌కు యత్నించారు: మంత్రి ఆనం

స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తుంటే, వైసీపీ అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. నెల్లూరులో ఆయన మాట్లాడుతూ... ఓసీకి కేటాయించిన మేయర్ స

మద్యం ప్రియులకు అడ్డాగా మారుతున్న

తెలంగాణ క్రీడా ప్రాంగణాలు











సమస్త ప్రక్షాళనం– సంగారెడ్డి ప్రతినిధిలి తెలంగాణలోని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'తెలంగాణ క్రీడా ప్రాంగణాలు' ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ప్రస్తుతం సరైన పర్యవేక్షణ, నిర్వహణ లోపంతో మందుబాబులకు (మద్యం ప్రియులకు) అడ్డాగా మారుతున్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు, ప్రతి గ్రామ పంచాయతీలో ఒక క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ ప్రాంగణాలను ప్రారంభించారు. అయితే, క్షేత్రస్థాయిలో వీటి దుస్థితి ఆందోళన కలిగిస్తోంది.

క్రీడా ప్రాంగణాల ప్రస్తుత పరిస్థితి మరియు సమస్యలు:

లి మద్యం ప్రియుల స్థావరాలు: మైదానాలను సాయంత్రం వేళల్లో మరియు రాత్రి సమయాల్లో మందుబాబులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. అక్కడ కూర్చొని మద్యం సేవించడమే కాకుండా, ఖాళీ సీసాలను క్రీడా మైదానాల్లోనే పగులగొడుతున్నారు. దీనివల్ల మరుసటి రోజు ఉదయం ఆడుకోవడానికి వచ్చే క్రీడాకారులు గాయాలపాలవుతున్నారు.

లి పిచ్చిమొక్కలు, గడ్డి: సరైన నిర్వహణ లేకపోవడంతో ఎక్కువ శాతం మైదానాలు పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలు మరియు దట్టమైన గడ్డితో నిండిపోయి అడవులను తలపిస్తున్నాయి.

లి అలంకారప్రాయంగా మారిన బోర్డులు: ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి కేవలం 'తెలంగాణ క్రీడా ప్రాంగణం' అనే బోర్డులను ఏర్పాటు చేసి వదిలేసిందని, క్రీడా సామగ్రి అందించడంలోనూ, మైదానాల రక్షణలోనూ విఫలమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

లి పరికరాల ధ్వంసం: వ్యాయామం కోసం, ఆటల కోసం ఏర్పాటు చేసిన కొన్ని పరికరాలు, వాలీబాల్ కోర్టులు సైతం సామాజిక వ్యతిరేక శక్తుల వల్ల మరియు పర్యవేక్షణ లేకపోవడం వల్ల పాడైపోతున్నాయి. స్థానిక అధికారులు, గ్రామ పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ మైదానాలకు చుట్టూ రక్షణ గోడలు (ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలని, సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుని, మైదానాలను తిరిగి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

డబుల్ ట్రబుల్... నిర్మాణ దశలో

నిలిచిన రోడ్లతో ప్రజల ఆవస్థలు














సమస్త ప్రక్షాళనం– సంగారెడ్డి జిల్లా ప్రతినిధి రహదారుల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాయకులు చెప్పుకొచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి దీనికి విరుద్ధంగా ఉంది

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి నుంచి తెర్పాల్ మీదుగా హరిదాస్‌పూర్ వరకు (7 కిలోమీటర్లు) రహదారిని సింగిల్ లైన్ నుంచి డబుల్ లైన్ బిటీ (డీ) రోడ్డుగా విస్తరించడానికి రూ. 15 కోట్లు నిధులు మంజూరయ్యాయి. కానీ రోడ్డు మాత్రం ఇప్పటివరకు పూర్తి కాకుండా నిర్మాణ దశలో ఉండడంతో మల్లెపల్లి చర్ల గోపులారం తేర్పాల్ తమ్మలి బాయ్ తండా, జాలి గుట్ట తండా హరిదాస్పూర్, గంగారం, సీతారాం కుంట, మాచపల్లి వంటి పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏడు కిలోమీటర్ల మేర డబల్ రోడ్డు శాంక్షన్ అయ్యి 15 కోట్ల నిధులు మంజూరైనప్పటికిని కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా మరియు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమా లేదా రాజకీయ నాయకుల నిర్లక్ష్యం అనేది ఇప్పటికీ అర్థం అవడం లేదు. ప్రస్తుతం రోడ్ అంతా గుంతల మాయం అవడంతో ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డుపైన వెళ్లే వాహనదారులు దుమ్ము మట్టితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెర్పోల్, మల్లెపల్లి, గొల్లపల్లి, గుంతపల్లి శివారులో ఉన్నటువంటి అనేక పరిశ్రమలకు నిత్యం ఇదే రోడ్డుపై నుండి రాకపోకలు సాగుతాయి. దీంతో రాత్రి వేళలో ఎక్కువగా మూలమలుపులు మరియు గుంతలు ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గంగారం, శివన్నగూడ, మాచేపల్లి, సీతారాంకుంట, గోటీలగుట్ట, మారేపల్లి, కొండాపూర్, జాలి గుట్ట తండా, తమ్మలి బాయ్ తండా, హరిదాస్పూర్ వంటి తదితర గ్రామాల నుంచి ఇదే రోడ్డుపై నుండి పరిశ్రమలకు ఉపాధి కోసం నిత్యం రాకపోకలు సాగుతూనే ఉంటాయి. దీంతో పగలు కూడా వాహనదారులు స్థానికంగా పొలాల్లో ఉన్నటువంటి రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి ఈ డబుల్ రోడ్డు నిర్మాణం త్వరగతంగా పూర్తిచేసి వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని పలు గ్రామాల ప్రజలు వాహనదారులు రైతులు కోరుతున్నారు.

ఇకపై గ్రామపంచాయతీ కి వచ్చే నిధులు ట్రెజరీలో కాకుండా నేరుగా ఆయా గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతాలోనే జమ



October 9, 2026] TELANGANA GAZETTE EXTRAORDINARY 2

Amendment of section 70. Act No.5 of 2018.

2. In the Telangana Panchayat Raj Act, 2018, in section 70, for sub-section (3), the following shall be substituted, namely,–

"(3) All moneys and funds received by the Gram Panchayat, including amounts received under schemes of the Central Government or the State Government, shall be deposited forthwith in the nearest Nationalized Bank, Co-operative Bank or Post Office in such manner as may be prescribed.".

B. PAPI REDDY,
Secretary to Government,
Legal Affairs, Legislative Affairs and Justice,
Law Department.

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING AT LEGISLATIVE ASSEMBLY PRESS, HYDERABAD.

R.N.I. No. TELMUL/2016/73158
HSE No. 1051/2026-2028

[Price : Rs. 3-00 Paise.

తెలంగాణా రాజపత్రము
THE TELANGANA GAZETTE
PART IV-B EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY

No. 27] HYDERABAD, FRIDAY, OCTOBER 9, 2026.

TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS ETC.

The following Act of the Telangana Legislature, received the assent of the Governor on the 8th October, 2026 and the said assent is hereby first published on the 9th October, 2026 in the Telangana Gazette for general information:–

ACT No. 27 OF 2026

AN ACT FURTHER TO AMEND THE TELANGANA PANCHAYAT RAJ ACT, 2018.

Be it enacted by the Legislature of the State of Telangana in the Seventy-seventh Year of the Republic of India, as follows:-

Short title and commencement.

1. (1) This Act may be called the Telangana Panchayat Raj (Fourth Amendment) Act, 2026.

(2) It shall come into force on such date as the State Government may, by notification in the Official Gazette, appoint.

ACT- 95

[1]





చట్ట సవరణ ఉ జీవో వివరాలు: తెలంగాణ పంచాయతీరాజ్ (నాలుగో సవరణ) చట్టం--2026 అమలుకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జీవో నంబర్ 43ను విడుదల చేసింది. ఈ చట్ట సవరణ గత అక్టోబర్ 9 నుంచి అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

గతంలో ఉన్న విధానం: ఇన్నాళ్లూ గ్రామపంచాయతీలకు పన్నులు, ఫీజుల రూపంలో వచ్చే ప్రతి రూపాయిని ప్రభుత్వ ట్రెజరీ ఖాతాలో జమ చేయాల్సి వచ్చేది. దీనివల్ల చిన్నచిన్న అవసరాలకు, అత్యవసర ఖర్చులకు కూడా నిధులు డ్రా చేసుకోవడానికి తీవ్రమైన జాప్యం జరిగి స్థానిక ఆర్థిక స్వేచ్ఛ దెబ్బతింటుందనే విమర్శలు ఉండేవి.

ప్రస్తుత వెసులుబాటు: తాజా ఉత్తర్వుల ప్రకారం.. గ్రామ పంచాయతీలు వివిధ పన్నులు, లైసెన్సులు, ఫీజుల ద్వారా సమకూర్చుకునే సొంత ఆదాయాన్ని నేరుగా పంచాయతీ పేరుతో ఉన్న బ్యాంకు ఖాతాల్లోనే వేసుకోవచ్చు.

లాభాలు ఉ ప్రయోజనాలు:

పంచాయతీలకు పూర్తిస్థాయిలో ఆర్థిక స్వేచ్ఛ లభిస్తుంది.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరా నిర్వహణ, వీధి దీపాలు, మురుగు కాల్వల క్లీనింగ్ వంటి అత్యవసర పనులకు నిధులను వెంటనే వినియోగించుకోవడానికి వీలవుతుంది.

గ్రామీణాభివృద్ధి పనులు మరియు మౌలిక వసతుల కల్పన మరింత వేగవంతం కానుంది.

సమస్త ప్రక్షాళనం- తెలంగాణ గ్రామపంచాయతీలు తమ సొంత వనరుల ద్వారా సమకూర్చుకునే ఆదాయాన్ని (ఆఖా=) ఇకపై ప్రభుత్వ ట్రెజరీలో జమ చేయకుండా, నేరుగా ఆయా పంచాయతీల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ చట్ట సవరణకు సంబంధించిన పూర్తి వివరాలు:

హైవేపై రోడ్డు పక్క వాహనాలే టార్గెట్

అంతర్రాష్ట్ర దారి దోపిడీ ముఠా అరెస్ట్

-మహారాష్ట్ర చెందిన ముగ్గురు నిందితుల అరెస్టు మరి నిందితుడి కోసం గాలింపు

-సంగారెడ్డి జిల్లాలో మూడు దారిదోపిడి కేసులతో పాటు కర్ణాటకలోని హుమ్నాబాదులో జరిగిన మరో దారిదోపిడి కేసును చేదించిన సంగారెడ్డి పోలీసులు

-ఎయిర్ పిస్టల్ (నకిలీ తుపాకీ) రెండు కత్తులు, నేరాలకు ఉపయోగించిన ద్విచక్ర వాహనం ఇతర వస్తువులు స్వాధీనం

-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్



సమస్త ప్రక్షాళనం- సంగారెడ్డి ప్రతినిధి జాతీయ రహదారిపై దారిదోపిడి చేస్తున్న అంతరాష్ట్ర దారిదోపిడి ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఆయన వెల్లడించిన కథనం ప్రకారం మహారాష్ట్ర రాష్ట్రంలోని లాతూర్ పూనే బారామతి ప్రాంతాలకు చెందిన నిందితులు ఒక ముట్టగా ఏర్పడి రాత్రి సమయాల్లో జాతీయ రహదారులపై వెళ్తూ అత్యవసరాలపై రోడ్డు పక్కన ఒంటరిగా నిలిపించిన కారులను లక్ష్యంగా చేసుకొని తమ ద్విచక్ర వాహనాన్ని కొంత దూరం నిలిపి ఉంచి మంకీ క్యాపులు ధరించి కార్ల వద్దకు వెళ్లి తమ వెంట తెచ్చుకున్న నకిలీ తుపాకీ కత్తులతో కార్లలో ఉన్న వ్యక్తులను బెదిరించి వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు నాగాదును బలవంతంగా దోచుకుని అనంతరం ద్విచక్ర వాహనంపై మహారాష్ట్రలోని లాతూరు ప్రాంతానికి పారిపోయి దొరికిన బంగారంను మహారాష్ట్రలోని లాతూర్ బంగారు దుకాణంలో విక్రయించి వచ్చిన డబ్బును పంచుకునే వారని తెలిపారు. ఏ 1 గా హసన్ సమీర్ షేక్, ఎ2 సంతోష్ శేగర్ దగుడ్, ఏ3 నౌషాద్ జాకీర్ హుస్సేన్, ఏ 4 గా రఫిక్ షంషుద్దీన్ దోపిడీకి పాల్పడ్డారు.

నకిలీ తుపాకి కత్తులతో

నకిలీ తుపాకీ కత్తులతో కార్లలో ఉన్న వ్యక్తులను బెదిరించి వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలను నాగాదును బలవంతంగా దోచుకునేవారు అనంతరం ద్విచక్ర వాహనంపై మహారాష్ట్రలోని లాతూర్ ప్రాంతం దోచుకున్న బంగారు ఆభరణాలను తమకు పరిచయమున్న వ్యక్తి ద్వారా లాతూర్ లోని బంగారు దుకాణంలో విక్రయించి వచ్చిన డబ్బులను పంచుకునే వారని వివరించారు అక్టోబర్ 17వ తేదీన చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సుమారు పదకొండు గంటల 10 నిమిషంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు పక్కన నిలిపి ఉంచిన కారులోని వ్యక్తులను నిందితులను నగలు తుపాకీ కథలతో బెదిరించి రెండు బంగారు గాజులు బంగారు పూసలతాడు బంగారు మరియు డైమండ్ నెక్లెస్ లను ఉంగరం లను రూపాయలు 2500 నగదును దోచుకున్నారు. అక్టోబర్ 25వ తేదీన అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై ఆరూరు గ్రామ శివారులో నిలిపి ఉంచిన కారులోని వ్యక్తులను బెదిరించి బంగారు ఆభరణాలను నగదును దోచుకున్నారు అదేరోజు కోయిర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్ధరాత్రి అందాజ మూడు 3: 20 నిమిషముల సమయంలో కారును లక్ష్యంగా చేసుకొని అందులోని వ్యక్తులను ఆయుధాలతో బెదిరించి బంగారు ఆభరణాలను నగాదును దోచుకుని పారిపోయారు అదేవిధంగా కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా హుమ్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ 22 23వ తేదీ అర్ధరాత్రి హుమ్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఇదే తరాలో దారిదోపిడికి పాల్పడినట్లు విచారణలో ఎల్లాడైందన్నారు. నిందితుల నుంచి నీలం రంగు యమహా బైకు నకిలీ ఏర్పిస్టల్ ,కొబ్బరిబోండం నరికే కత్తి, చెక్కపిడితో ఉన్న మరో కత్తి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితులను నిర్మానుష్య ప్రాంతాల్లో వాహనాలను నిలిపి ఉంచరాదని ఎస్పీ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాలను నిలిపి ఉంచాల్సి వస్తే పెట్రోల్ బంకులు దాబాలు హోటల్ వంటి జనసంచారం ఉండే సురక్షిత ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయాలని వాహనాలు బ్రేక్ డౌన్ టైర్ పంచర్ లేదా ఇతర అత్యవసర సాయం అవసరమైనప్పుడు వెంటనే డయల్ 112 లేదా జాతీయ రహదారి పెట్రోలింగ్ టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని సూచించారు ఈ కేసులను చేదించడంలో సమర్థవంతంగా పనిచేసిన సిసిఎస్ జైరాబాద్ సబ్ డివిజన్ సదాశివపేట పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ అభినందించారు.



మొక్కజొన్న చేనులో దాడి కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష

సమస్త ప్రక్షాళనం- కొండాపూర్ కొండాపూర్ మండల పరిధిలోని ముందేవుని పల్లి గ్రామంలో చోటు చేసుకున్న సంఘటన. పూర్తి వివరాల్లోకి వెళితే 2021 సంవత్సరంలో ముని దేవునిపల్లి గ్రామానికి చెందిన మాల అంజయ్య తన వ్యవసాయ పొలంలో మొక్కజొన్న పంట వేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన పడమటి అశోక్ రెడ్డి కర్రతో అక్కడికి వచ్చి అంజయ్యతో గొడవకు దిగాడు. క్రమంలో కర్రతో అంజయ్య తలపై దాడి చేయడంతో అంజయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు సంబంధిత కొండాపూర్ స్థానిక పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 12 /2021 కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసు నాశనం లో విచారణకు వచ్చింది. విచారణ పూర్తయిన తరుణంలో తీర్పు వెలువడగా నిందితుడి పడమటి అశోక్ రెడ్డికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు.